కార్మికులు ఐక్యతతో హక్కులు సాధించాలి...

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం : ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఐటియుసి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక మార్కెట్ యార్డ్, పార్వతీపురం లారీ అసోసియేషన్, జిల్లా ఆసుపత్రి వద్ద జండా ఆవిష్కరణ చేసి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కుబేరుల జాబితాలోకి అదానీ, అంబానీ తదితరుల్ని ముందు పీఠిక నెడుతున్నారని మరోవైపు అట్టడుగువర్గాలు మరింత నిరుపేదలవుతున్నారన్నారు. మన రాష్ట్రంలో జూట్ మిల్లులు, చెరుకు ఫ్యాక్టరీలు, పత్తి ఆధారిత, జిన్నింగు, స్పిన్నింగు మిల్లులతో సహా చిన్న ఉత్పాదక యూనిట్లు సంక్షోభానికి గురయ్యాయని కార్మికులను, ఉద్యోగులను శాశ్వత ప్రాతిపదికనగాక అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతుల్లో నియమించుకుని వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కోరంగి మన్మధరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సింహాద్రి దుర్గారావు, కె. గోపినాయుడు, రాగోలు ప్రసాద్, బత్తుల రమేష్, టి. గౌరీ శంకర్రావు, జి. ఆదినారాయణ, బాబూరావు, జగదీష్, సిరిపురపు తాతబాబు, హమాలీలు, శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బంది చంద్రమౌళి, శంకర్రావు, కుమారమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, వ్యతిరేక లేబర్ కోడ్స్ ని తక్షణమే రద్దు చేయాలి

మే 20న జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న

విశాలాంధ్ర-కురుపాం: కార్మిక చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని , మోడీ తెచ్చిన 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు., కురుపాం లో సివిల్ సప్లై సంస్థ వద్ద 139వ మే డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మే డే కార్మికుల దినోత్సవం అని ప్రతి సంవత్సరం మే 1న కార్మికుల దినంగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక లోకం పాటిస్తుంటే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మికుల దినాన్ని విశ్వకర్మ దినంగా పాటించాలని మే 1న కార్మికులకి సెలవు దినాన్ని రద్దు చేయడం సరైనది కాదని విమర్శించారు. 8 గంటల పని దినాన్ని కార్మికులు పోరాటం నిర్వహించి తెచ్చుకుంటే, నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 గంటలు పని చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మిక లోకాన్ని కి తీవ్ర అన్యాయం చేసినట్లేనని విమర్శించారు. కార్మికులకి కనీస అవసరాలని కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాయని అన్నారు. అసంఘటితరంగా కార్మికులకు నేటికీ పుట్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం ఎద్దేవ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఒకటే ఫుట్ బోర్డు ఉందని హమాలీ, ఆటో డ్రైవర్, నేటికి ఫుట్ బోర్డు ఏర్పాటు చేయకపోవడం సరైనది కాదని అన్నారు. వ్యవసాయ కార్మిక కూలీలకి కేరళ రాష్ట్రంలో రోజువారి కూలీ 800 రూపాయలు ఇస్తున్న దేశంలో ఎక్కడ కూడా ఏ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అమలు చేయడంలో విఫలమైనాయి. వ్యవసాయ కూలీలకి కనీస వేతనాలు అమలు చేయాలని ఉపాధి కూలీలకి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య హమాలీలు గౌరీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పాచిపెంటలో ఘనంగా మేడే దినోత్సవం వేడుకలు




విశాలాంధ్ర-పాచిపెంట: మండల కేంద్రమైన పాచిపెంటలో ప్రపంచ మేడే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మన్యం జిల్లా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షురాలు మరియు ఉమ్మడి జిల్లాల శ్రామిక మహిళ కన్వీనర్ బలగరాధ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బలగరాధ మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు గాలం శ్రమిస్తున్న శ్రామికుల కోసం శ్రామికుల హక్కుల కోసం ఎంతవరకు ఎల్లానని హమాలీలకు తెలిపారు హమాలీలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వం తక్షణమే 10 లక్షలు చెల్లించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి రెండు రోజులు జీతం ఆలస్యం అయితే స్పందించిన ప్రభుత్వం చమటోర్చి కష్టపడిన హమలీలకు ఒకటి రెండు తారీకులలోనే వారి కూలీ డబ్బులు జమ చేయాలని అన్నారు. అనంతరం మేడే కార్మికుల దినోత్సవం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీల సంఘ అధ్యక్షుడు జరజాపు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు ఐక్యతతో హక్కులు సాధించాలి

విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో మేడే దినోత్సవం వేడుకలు ఐటీడీఏ గోడౌన్స్ వద్ద మేడే జెండ ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మిక కర్షకులు వారి హక్కులు సాధించడానికి ఆనాడు భారతీయ కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్మికులు చేసిన ఎన్నో పోరాటాల ప్రతిఫలమే మేడే అని కార్మిక సంఘ నాయకుడు నిమ్మక.కాంతారావు తెలిపారు. కార్మికులంతా ఐక్యత పోరాడి వారి హక్కులను వారికి రావలసినటువంటి జీతాలు అలవెన్స్ లు సాధించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, వాసు ,లవరాజు , మోహన్,దిలీప్,రాజారావు,మురళీ, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పతావిష్కరణ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం బెలగాం పోస్టు ఆఫీస్ వీధిలో వున్న ప్రజా సంఘాల జిల్లా కార్యాలయం వద్ద "మేడే " సందర్బంగా గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పతావిష్కరణ చేశారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి టి. జీవన్, కార్యవర్గ సభ్యులు బుడితి అప్పలనాయుడు, జి. సూరయ్య, సభ్యులు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

మే డే సెలవు దినాన్ని రద్దు చేయడం కార్మికులను అవమానించినట్లే : సీపీఐ

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఒకటో తేదీన మేడే జరుపుకుంటే దేశ పాలకులైన ప్రధానమంత్రి మోడీ విశ్వకర్మ రోజున కార్మిక దినోత్సవం జరుపుకోవాలని పిలుపునిచ్చి మే డే రోజు ఇచ్చే సెలవు దినాన్ని రద్దు చేయడం కార్మిక వర్గాన్ని హేళన చేయటమే జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన అన్నారు. మే డే వేడుకలు స్థానిక సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8గంటల పని విధానం అమలు బదులు నాటి నుండి నేటి వరకు56 గంటలు వారం ఉండగా దాన్ని 70 నుంచి 90 గంటలకు పెంచుటకు కావలసిన పద్ధతుల్లో చట్టాల్లో మార్పు తీసుకురావడం,కార్మిక వ్యతిరేక చట్టాల ద్వారా అమలు చేసుకోవడానికి ఆదాని, అంబానీ వంటి బహుళ జాతి సంస్థలకు ఊడిగం చేయడానికి కార్మిక చట్టాలను రద్దుకు సిద్ధమవుతున్న మోడీకి ఘోరీ కట్టాల్సిందేనని తాడిత,పీడిత ప్రజలంతా ఐక్యం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీపార్వతీపురం మన్యం కార్యవర్గ సభ్యులు బుడితి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, సిపిఐ సీనియర్ నాయుకులు బొత్స మోహన్ రావు స్థానికులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే దినోత్సవం

విశాలాంధ్ర-వీరఘట్టం: పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టంలో ఆటో స్టాండ్ ఆవరణలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరుపుకున్నారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేసిన ఆటో వర్కర్స్ యూనియన్ ట్రెజరీ సకినాన.రామకృష్ణ జెండా ఆవిష్కరించారు. ఆయనతోపాటు యూనియన్ కార్యదర్శి గుంటిరెడ్డి. ఉమామహేశ్వరరావు, ప్రసాదు, లాలి, సిహెచ్ గణపతరావు, బి గౌరయ్య, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎన్ సూరన్న, అఖిల భారత గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గ్రంధి సూర్యారావు, ఎలక్ట్రీషన్ వర్కర్స్ యూనియన్ పి రాజు,ఆయనతో పాటు ఆయన వర్కర్స్ పాల్గొన్నారు. అలాగే సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా సీనియర్ నాయకులు పి భాస్కరరావు మాట్లాడుతూ దోపిడీ వర్గాల పని గంటలను పెంచుతున్నారు స్వదేశీయ విదేశీయ బడా కార్పొరేటర్లకు వత్తాసు పలుకుతున్నారు బిజెపి కూటమి పార్టీలు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అందుకు అనుమతి ఇస్తుంది నాలుగు లేబర్ కోడులు తెచ్చారు ఉత్పత్తి రంగంలో పరిశ్రమంలోనే కాక సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగులు పనిగంటలు పెంచుతూ ప్రభుత్వ రంగాలను ప్రైవేటీపరం చేస్తూ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రజల్లో మతవిద్వాంశాలు సృష్టిస్తూ అనేక మైనటువంటి దాడులకు పాల్గొంటున్నారు మేడే వర్థిల్లాలి ప్రపంచ కార్మికులారా వేకము కండి కార్మిక రంగంపై ఉక్కు పాదం మోపుతున్న నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని నినాదాలు చేస్తూ ఉత్సవంగా మేడే కార్యక్రమం చేసుకున్నారు మేడే వర్థిల్లాలి కార్మికులారా ఏకమకండిఅన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-జి.మాడుగుల: పాడేరు నుంచి జి.మాడుగుల వరకు స్థానిక 33కేవీ విద్యుత్ ఫీడర్ జాతీయ రహదారి పనుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యహ్నం 2వరకు అన్ని గ్రామాలకు విద్యుత్ సదుపాయం నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ పాడేరు ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ ఏవీఎస్ఎం అప్పారావు తెలిపారు. సహకరించాలని వినియోగదారులకు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

సిహెచ్ఓల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి

ఎపిఎంసిఎ రాష్ట్ర పిలుపుమేరకు గత నాలుగు రోజులుగా సిహెచ్ఓల నిరసన దీక్ష



విశాలాంధ్ర-బెలగాం: వైద్య ఆరోగ్య శాఖలోని ఎన్.హెచ్.ఎం కింద గత ఆరు సంవత్సరాలుగా సిహెచ్ఓలుగా పని చేస్తున్నా జీతంలో ఎలాంటి పురోగతి లేదని గత 2 సంవత్సరాలుగా రిప్రజెంటేషన్ ఇస్తున్న జీతాభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని పార్వతీపురం మన్యం జిల్లా ఎపిఎంసిఎ జిల్లా అధ్యక్షులు చింతల జగదీష్ కుమార్ అన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా జగదీష్ కుమార్ అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిధిలో ఉన్న సిహెచ్ఓలు అందరూ సమ్మె కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని అన్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం 6 సంవత్సరాలు దాటిన సిహెచ్ఓలను క్రమంబద్ధికరించాలని, ఎన్.హెచ్.ఎం లోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23% ఇంక్రిమెంట్ ఇవ్వాలని, ప్రతి నెల శాలరీతో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలని, ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ ఇవ్వాలని, నిర్దిష్టమైన జాబ్ చార్జ్ అందించాలని, ఆర్థికమైన మరియు ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను తీర్చేవరకు శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. యుటిఎఫ్ నాయకులు మురళీ దీక్షా శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎపిఎంసిఎ ఉపాధ్యక్షులు ప్రశాంత్, కార్యదర్శి ఇంద్రాణి, కోశాధికారి రాజేశ్వరి, నాయకులు టి. జాకబ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమ మద్యం తయారీ యూనిట్లపై అంతర్ రాష్ట్రాలలో దాడులు

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారిశ్రీనాథుడు



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలో అక్రమ మద్య తయారీ యూనిట్లపై అంతర్రాష్ట్ర సమన్వయంతో పెద్దఎత్తున దాడి నిర్వహిం చినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ బి.శ్రీనాథుడు తెలిపారు. అక్రమ మద్యం తయారీకి వ్యతిరేకంగా నిరంతరం చర్యలు తీసుకుంటున్న ఎక్సైజ్ శాఖ, ఒడిశా ఎక్సైజ్ అధికారులతో కలిసి గురువారం బందుగాం బ్లాక్ లోని అత్తిగుడ,చైన బంకిడి, ఎగువబద్ద గ్రామాల్లో ఏకకాలంలో పెద్ద ఎత్తున దాడి చేసినట్లు చెప్పారు. ఈ దాడిలో 10,800 లీ. ఎఫ్.జే వాష్, 40 లీటర్ల ఐ.డి.లిక్కర్, 200 కిలోల బ్లాక్ జాగరి, 40 కిలోల అమ్మోనియాను పట్టుకొని ధ్వంసం చేశామని తెలిపారు. అక్రమ మద్య%శీ% తయారీకి సంబంధించిన క్రాస్-బోర్డర్ కార్యకలాపాల గురించి ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఈ రైడ్ నిర్వహించామని,ఈ పదార్థాల నుండి ప్రమాదకరమైన నకిలీ మద్యం తయారు చేయబడి, ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని అన్నారు. అక్రమ మద్య%శీ% వ్యవస్థపై సజాతీయ చర్యలు తీసుకోవడానికి ఈ అంతర్రాష్ట్ర ఆపరేషన్ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం ఇలాంటి కఠినమైన చర్యలను కొనసాగిస్తామన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో మరింత విజిలెన్స్ పెంచి, అక్రమ మద్యం తయారీని పూర్తిగా నిర్మూలించడానికి ఇలాంటి సంయుక్త ఆపరేషన్లు కొనసాగిస్తామని చెప్పారు.ఈ సమన్వయ ఆపరేషన్ లో పార్వతీపురం, సీతానగరం, బొబ్బిలి, సాలూరు ఎస్.హెచ్.ఓ బృందాలు, బి.ఎం.పి.పి సాలూరు, ఇ.ఎస్.టి.ఎఫ్ విజయనగరం, ఒడిశా ఎక్సైజ్ అధికారులు వెరసి మొత్తం 27 మంది పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

ప్రధాని మోడీ కార్యక్రమానికి తరలివెళ్లిన బస్సులు

విశాలాంధ్ర-పార్వతీపురం: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీచే నేడు అమరావతిలో జరిగే పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి స్వచ్ఛందంగా బస్సులలో జిల్లా వాసులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. వివిధ శాఖల అధికారులు పరిదిలో లబ్ధిదారులు కూడా వెళ్లారు.

మే డే స్ఫూర్తితో కార్మికుల పోరాటాలకు సన్నద్ధం కావాలి

విశాలాంధ్ర- అరకు లోయ: మండలం లోని అరకు సొసైటీ గిరిజన సహకార సంస్థ జిసిసి లో పనిచేస్తున్న ఏఐటి యుసి అనుబంధ సంస్థ హమాలీల ఆధ్వర్యంలో గురువారం మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మహా ప్రదర్శన నిర్వహించారు. ముందుగా ఏఐటియుసి అరుణ పతాకాన్ని జిసిసి హమాలీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. మన్మధరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ మే డే దినోత్సవం అత్యంత ఘనంగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఒక పండగ దినంగా జరుపు కుంటున్నారని తెలియజేశారు. నేడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం పోరాటాల ద్వారా ప్రాణత్యాగాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు పరుస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ను తీసుకు రావాలని ప్రయత్నిస్తుందని ఇది కార్పొరేట్లకు ఉపయోగకరమైన లేబర్ కోట్స్ అన్నారు, సమ్మె చేసే హక్కును కూడా హరించాలని చూస్తుందని ఇది ఎంత మాత్రం సహించరాని చర్య అని తెలియజేశారు. దేశంలో అసంఘటితరంగా కార్మికులు 50 కోట్ల మంది ఉన్నారని వారికి సరైన కనీస వేతనాలు గాని, సెలవులు గాని , పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్ డ్యూటీ వంటి సౌకర్యాలు ఏ ఒక్కటీ యజమానులు అమలు చేయకపోయినా సరే పాలకులు పట్టించుకోవటం లేదని ఆయన విమర్శించారు. కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ పేర్ల మీద కార్మికులను పనిలో వేసుకుని 12 గంటల పాటు చాకిరీ చేయిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు . అందుకే ఈనెల 20న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె కు సిద్ధమవుతున్నారని ఈ సమ్మెను బలపరిచేందుకు కొట్లాదిమంది కార్మిక వర్గం సిద్ధమవుతున్నారని తెలిపారు. సమ్మెలో హమాలీలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎస్ రమణ, జిసిసి యూనియన్ ప్రధాన కార్యదర్శి వంతల పండు బాబు, పి.పరశురాం, మర్రి సందు, పేరయ్య, వెంకటేశ్వరరావు, బలరాం, సత్తిబాబు, నానాజీ. తదితరులు పాల్గొన్నారు.

పని గంటల కోసం జరిగిన పోరాటమే 'మే' డే : సీపీఐ

విశాలాంధ్ర-చింతపల్లి : పని గంటల కోసం జరిగిన పోరాట ఫలితమే "మే" డే అని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అన్నారు. మేడే ను పురస్క రించుకొని చింతపల్లి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ కూడలిలో ఉన్న సిపిఐ పార్టీకి సంబంధించిన స్థూపం వద్ద ఎర్రజెండా (సిపిఐ పార్టీ జెండా) ను ఆ పార్టీ నాయకులు కార్మికులతో కలిసి గురువారం ఆయన ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు రోజులో ఎనిమిది గంటలు మాత్రమే పని గంటలు ఉండాలని చేసిన పోరాట ఫలితమే మే డే అన్నారు. మే డే ను దీక్ష దినంగా గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు షేక్ రెహమాన్ (బుజ్జి), గంజారి రమణ, కామేశ్వరరావు, అప్పారావు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర-కూనవరం: కూనవరంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూనవరంలోని పార్టీ కార్యాలయంలో యువజన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జ మోహన్ రావు ఎర్రజెండాను ఎగరవేశారు. ఎందరో అమరవీరుల ప్రాణత్యాగ ఫలం నేడు 8 గంటల పని దినాలని అన్నారు. అనంతరం కూనవరంలో సెంటర్లలో ఎర్రజెండాలు ఎగరవేస్తూ టేకులబోరు వరకు ప్రదర్శనగా ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జుత్తుక సూర్యచంద్రరావు, సూరం వెంకటేశ్వర్లు, శాఖ వెంకట్రావు సూరం ముత్యం, పొట్టాబత్తుల సురేష్ పుట్టి గణపతి ఎడ్ల గణేష్ పుట్టి కృష్ణార్జునరావ్ బుడుపుటి వెంకటేశ్వర్లు బజారి వెంకటేశ్వర్ కుడియం సీతారామయ్య ధర్మల కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

విశాలాంధ్ర-ఎటపాక: సీపీఐ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గన్నవరం మాజీ సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ కందుకూరి మంగరాజు స్మారక స్థూపం వద్ద సీపీఐ నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ మాట్లడుతూ రైతు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతీఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గద్దం భద్రమ్మ, సీపీఐ మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, సీపీఐ సీనియర్ నాయకులు వల్లభనేని సత్యానారయణ, డివిజన్ నాయకులు వరద బ్రహ్మం, చంటి, సత్యరాజు, సున్నం శ్రీను, సోయం కామేశ్వరరావు, చింటూ, పిట్టల వెంకటేశ్వరావు సవలం రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే కార్మిక దినోత్సవం

విశాలాంధ్ర -వి.ఆర్.పురం: ప్రపంచం కార్మికులు దినోత్సవం సందర్భంగా మేడే కార్మిక దినోత్సవం సిపిఐ మండల కార్యదర్శి కర్నాటి రాంబాబు ఆధ్వర్యంలో మండలం లోని వడ్డిగూడెం, వి ఆర్ పురం, రేఖపల్లి గ్రామాలలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి శివగిరి కామేశ్వరరావు, సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లీలా కృష్ణ, లోల్ల ప్రసాదు నరసింహులు బాగుల రమణయ్య బొర్రా సూరిబాబు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండాఒక్కటే..

విశాలాంధ్ర-చింతూరు: ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమే నని డివిజన్ నాయకులు ఎస్కే రంజాన్ అన్నారు. ,139వ మేడే సందర్భంగా చింతూరు మండల వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో మేడే కార్యక్ర మాన్ని నిర్వహించారు. చింతూరు సెంటర్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరించారు. అనేక గ్రామాల్లో సిపిఐ జండా ఆవిష్కరణలు నిర్వహించి సభలు సమావేశాలు జరిపారు పోరాటాలు త్యాగాల ద్వారా సాధించుకున్న హక్కులపై నేటి పాలకులు తీవ్రంగా దాడి చేస్తున్నారని విమర్శించారు. కార్మిక ప్రజా హక్కులపై కేంద్ర ప్రభుత్వం ఉన్మాదపూర్వకమైన దాడులను ప్రతిఘటించి ప్రజాస్వామ్య హక్కుల రక్షణ కోసం కృషి చేయటమే మేడే అమరవీరులకు ఇచ్చే నివాళులని డివిజన్ నాయకులు యస్. కే రంజాన్ పేర్కొన్నారు. జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యస్ కె రంజాన్, ఏఐటియూసి నాయకులు. కృష్ణ, రాము, సత్య నారాయణ, హరి, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ లో మేడే వేడుకలు

విశాలాంధ్ర-రంపచోడవరం/మారేడుమిల్లి: మారేడుమిల్లి లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రంప చోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన కార్మికుల బ్రతుకులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడినే ఉన్నది అన్న చందంగా ఉన్నాయన్నారు. కార్మికులు తమ ఆవేదనను ఉద్యమాల రూపంలో ఎన్నిసార్లు తెలియజేసిన ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని ఏజెన్సీ ప్రాంతంలో కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని కుమార్ ఆవేదన చెందారు. తక్షణమే ప్రభుత్వాలు గిరిజన కార్పొరేషన్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 1.22 లక్షల మందికి రూ.51.49 కోట్లు లబ్ధి

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-పెదబయలు/పాడేరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం గా చేపట్టిన పింఛను పథకాన్ని లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పెదబయలు మండలం, వనబంగి పంచాయతి మారుమూల పివిటిజి గ్రామమైన జడిగూడలో కలెక్టర్ స్వయంగా ఫించన్ల పంపిణీని చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కేటగిరీల కింద లబ్దిదారులకు పింఛన్లు ప్రతి నెలా ఒకటవ తేదీన అందజేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని దానిని అమలు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. ఈ ఫించన్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా 1,22,403 మందికి రూ. 51,48,66,500 లు లబ్ది చేకూరుతుందన్నారు. మొదటి రోజైన గురువారం 06.00 గంటల సమయానికి సుమారు 94.39 శాతం మందికి ఫించన్లు పంపిణీ చేయడం జరిగింది. జిల్లాలో మొత్తం 1,22,403 మందికి రూ. 51,48,66,500లు పించన్లు మంజూరు కాగా సాయంత్రం 06.00 గంటలకు 1,15,533 (94.39%) మందికి రూ.48,49,80,500 లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. మురళి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణయ్య తాసిల్దార్ జి. రంగారావు, డి ఆర్ డి ఎ ఏపీఎం దేవమంగా, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఏపీఓ సూరిబాబు, వైస్ ఎంపీపీ కొర్రా రాజబాబు, వనబంగి గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్రా కాసులమ్మ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి పాల్గొన్నారు.

కామ్రేడ్ సుర్ల కొండబాబు సేవలు వెలకట్టలేనివి

సిపిఐ సీనియర్ నాయకులు మేక సత్యనారాయణ



విశాలాంధ్ర-కొయ్యూరు: కామ్రేడ్ స్వర్గీయ మాజీ ఎంపీటీసీ సుర్ల కొండబాబు భారత కమ్యూనిస్టు పార్టీకి ఈ ప్రాంత ప్రజానీకానికి చేసిన సేవలు వెలకట్టలేని వని భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా సీనియర్ నాయకులు మేక సత్యనారాయణ తెలియజేశారు. గురువారం మండలంలో వై ఎస్ పాకలు గ్రామంలో సుర్ల కొండబాబు నాలుగవ వర్ధంతి కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు సిపిఐ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కొండబాబు స్థూపం వద్ద గల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం మేక సత్యనారాయణ ప్రసంగిస్తూ కొండబాబు ఈ ప్రాంత ప్రజానీకం కోసం రాజీ లేని పోరాటం చేసాడన్నారు ప్రతి గిరిజన రైతుకు కొండపోలు పట్టాల కోసం నిరంతరం పోరాడి సాధించడం జరిగిందని తెలిపారు. కొండబాబు భౌతికంగా ప్రజల మధ్యలో లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన అభిప్రాయపడ్డారు కామ్రేడ్ గొడ్డేటి దేముడు ఎమ్మెల్యేగా గెలుపొందడం లోనూ కామ్రేడ్ బడుగు రామరాజ్యం కమ్యూనిస్టు పార్టీలో ఎదగడం లోనూ కొండబాబు కృషి ఎంతో ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఇరవాడ దేముడు, రావణా పల్లి ఎంపీటీసీ ఇరవాడ సత్యవేణి,గిరిజన సమైక్య మండల కార్యదర్శి పొట్టుకూరి దార మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ధన్యం రాజు కనకరాజు, రైతు సంఘం అధ్యక్షులు వియ్యపు నానాజీ, సిపి ఐ పార్టీ నాయకులు మాదల సత్యనారాయణ లోకవరపు రాజు, కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ..

భర్త మృతి చెందిన నెలకే పెన్షన్...

లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం

టిడిపి మండల ప్రధాన కార్యదర్శి దొరబాబు



విశాలాంధ్ర-కొయ్యూరు : కూటమి ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా కొత్త పెన్షన్ విధానాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టడంతో లబ్ధిదారులు ఎంతో ఆనందిస్తున్నారని మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు తెలిపారు. కొయ్యూరులో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తోట దొరబాబు మాట్లాడుతూ గతంలో అనివార్య కారణాలవల్ల భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ మంజూరు కావాలంటే అనేక సంవత్సరాల కాలం పట్టిదని, కానీ నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొత్త నిర్ణయాన్ని ప్రకటించడంతో భర్త చనిపోయిన భార్యకు ఆ మరుసటి నెలలోనే పెన్షన్ మంజూరు చేయడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఇలాంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందాలంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని తోట దొరబాబు కార్యకర్తలకు పార్టీ కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేడిపోయిన సత్తిబాబు బెల్లంకొండ రాజు గ్రామ సచివాలయం సర్వేయర్ పాల్గొన్నారు.

శ్రీ మోదకొండమ్మ అమ్మవారి గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-హుకుంపేట: మండల కేంద్రంలో జరుగు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర తేదీల గోడపత్రికలను గురువారం స్థానిక సర్పంచ్ సమీడా,వెంకటపూర్ణిమ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈనెల 4,5,6 తేదీలలో జరుగు శ్రీ మోదకొండమ్మ జాతరను ప్రజలంతా తమ సహాయ సహకారాలు అందిం చి దిగ్విజయంగా జరపాలని ఆమె కోరారు. ఇప్పటికే అమ్మవారి జాతర మహోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని, జాతర మహోత్స వాల్లో ప్రజలంతా తమ సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొర్ర కాసులమ్మ , మోదకొండమ్మ జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అనిల్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు సూర్యకాంతం, సర్పంచ్ గోవిందు, మేస్త్రి యూనియన్ ప్రెసిడెంట్ సిద్దేశ్వర రావు, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
శుక్రవారం 2, మే 2025

ప్రధానమంత్రి కార్యక్రమానికి తరలివెళ్లిన మండల కూటమి నేతలు

విశాలాంధ్ర-పార్వతీపురం: భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి పునః ప్రారంభోత్సవ సమావేశానికి పార్వతీపురం నియోజకవర్గ శాసన సభ్యులు విజయచంద్ర సమక్షంలో సమావేశానికి సీతానగరం మండలం నుండి పెద్దఎత్తున కూటమి నాయకులు గురువారం బయలుదేరి వెళ్లారు.

రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో దుగ్గేరు, మూలవలస, ఊటగడ్డ గ్రామాలలో మేడే పతాకను ఆవిష్కరణ



విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో అంతర జాతీయ శ్రామికుల దినోత్సవం మే దే సందర్భంగా మక్కువ మండలం లో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో దుగ్గేరు, మూలవలస, ఊటగడ్డ గ్రామాలలో మేడే పతాకను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం పార్వతిపురం మన్యం జిల్లా అధ్యక్షులు ఊయక ముత్యాలు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో నడిబొడ్డున కార్మికులు పోరాడిన స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం మనం మేడే జరుపుకుంటున్నామని మే డే అనేది పెట్టుబడిదారుల దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా నినదించిన కార్మికులదని అన్నారు రోజురోజుకీ దుర్భరం అవుతున్న కార్మికుల, రైతుల జీవితాలు బాగుపడాలంటే కార్మికులు కర్షకులు ఐక్యమై సమైక్య ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబడుతనాన్ని పోగొట్టాలని, మూసేసిన జూట్, షుగర్, ఫెర్రోఎల్లాయిస్ ఫ్యాక్టరీలు, తెరిపించాలని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని నినదించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు అసిరి, అప్పారావు ఏజెన్సీ గిరిజన సంఘ నాయకులు మర్రి చెంచు ఆ గ్రామాల ప్రజలు ఆనంద్, సొంబురు, గోపాలు, గంగులు, తౌడు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు నూతన పెన్షన్ల పంపిణీ

టీడీపీ నాయకులు ఆనంద్, నాగభూషణం, రామకృష్ణ

విశాలాంధ్ర-చింతపల్లి: అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు నూతనంగా పెన్షన్లు మంజూరు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, పీసా కమిటీ మండల ఉపాధ్యక్షుడు దూరి రామకృష్ణ లు అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్ లబ్ధిదారిని పీలా. భవానికి స్థానిక పంచాయతీ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సుమిత్రతో కలిసి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేయడమే గాక ప్రతినెలా ఒకటో తారీకునే లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమాన్ని తెదేపా కూటమి ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే ముఠాదారి వీధిలో ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో కాలం చేసిన పీలా సత్యనారాయణ సతీమణి భవానీ కి తెదేపా, జనసేన నాయకులు కే గాంధీ పడాల్, ఆరుగుల అనిల్, సిహెచ్ అప్పారావు మర్రి మంగళూ, కిముడు కృష్ణమూర్తి (పండు)ల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోండి.

ఎంపీడీవో శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చింతపల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొమ్మంగి పంచాయతీ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరుగుతున్న ఫారం పౌండ్స్ పనులను ఆ పథకం ఏపీఓ రాజుతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాస్టర్ వెరిఫికేషన్ చేసి ఇదివరకు జరిగిన ఉపాధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ సౌలభ్యం వరం.

టీడీపీ అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం

విశాలాంధ్ర-చింతపల్లి : పెన్షన్ల సౌలభ్యం వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు వరమని తెదేపా అరకు పార్లమెంట్ బీసీ సెల్ లో ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం అన్నారు. మే నెల పెన్షన్లకు సంబంధించి సచివాలయం రెండు లో భాగంగా చిన్నగెడ్డ గ్రామంలో ఆ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ లిల్లీ, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్, జనసేన నాయకుడు కిముడు కృష్ణమూర్తి లతో కలసి అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు గురువారం పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ సౌలభ్యం వరమన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు, అదే క్రమంలో వితంతువులు, వికలాంగులకు ప్రతినెలా ఒకటో తారీకునే పెన్షన్ అందజేయడం శుభ పరిణామం అన్నారు. ఇటువంటి సదవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ మండల ఉపాధ్యక్షుడు డి రామకృష్ణ, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ వాయిదా

విశాలాంధ్ర-బెలగాం : ఈ నెల 10వ తేదిన జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్ వాయిదా పడిందని పార్వతీపురం రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా సాధికారత కమిటి అధ్యక్షులు ఎస్. దామోదరరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు వాయిదా వేశామని జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జులై 5వ తేదీన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా ప్రజలు పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, ఇతర వివాదాలను పరిష్కరించడానికి లోక్ అదాలత్ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగేకన్నా కేసులను పరిష్కరించుకోవడమే మిన్న అని, రాజీ చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గుతాయని, ప్రశాంతత లభిస్తుందని అన్నారు. లోక్ అదాలత్ లో బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క కక్షిదారుడు వినియోగించుకుని లబ్ది పొందాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

సాలూరులో తాగునీటి పనులకు చర్యలు చేపట్టాం

కమిషనర్ డి.టీ.వి.కృష్ణారావు

విశాలాంధ్ర-సాలూరు: సాలూరు పురపాలక సంఘ పరిధిలో తాగు నీటి పనులకు అన్ని చర్యలు చేపట్టినట్లు సాలూరు పురపాలక సంఘం కమిషనర్ డి.టీ.వి.కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత నెల 28వ తేదీన ఒక దిన పత్రికలో ప్రచురించిన లిఉత్సవాల వేళ..ఇంత నిర్లక్ష్యమేలలి శీర్షికకు స్పందించారు. సాలూరు పురపాలక సంఘ పరిధిలో నీటి పథకం మరమ్మతుల పనులు చేపట్టుటకు గాను బీపిఎస్ - 2019 మరియు ఎల్ఆర్ఎస్ - 2020 నిధులతో పనులు చేపట్టుటకు అంచనాలు తయారు చేసామన్నారు. గత నెల 28 వ తేదీన కౌన్సిల్ ఆమోదాన్ని కూడా తీసుకోవడం జరిగిందని తెలిపారు. టెండరు ప్రక్రియ పూర్తిచేసి పనులు త్వరితగతిన ప్రారంభించడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

ప్రభుత్వ భూముల కబ్జాపై మహిళలు తహసిల్దార్ ఫిర్యాదు

విశాలాంధ్ర-పాచిపెంట: మండల కేంద్రమైన పాచిపెంట ఎగువ వీధికి చెందిన ప్రభుత్వ భూములు పాచిపెంట తహసిల్దార్ డీ రవకి ఎగువ వేదిక చెందిన సుమారు 20 మంది మహిళలు గురువారం ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాపై కలెక్టర్కు ఫిర్యాదు చేశామని ఎంపీడీవో ఫిర్యాదు చేశామని మీకు కూడా ఫిర్యాదు చేశామని గ్రామ సెక్రటరీకి ఫిర్యాదు చేసి నోటీసులు అందజేసిన నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నయని దీనిపై రెవెన్యూ యంత్రాంగం తక్షణమే స్పందించాలని మహిళలు రెవెన్యూ కార్యాలయం ఎదుట నినాదాలు చేశారు. ప్రభుత్వ భూమి ప్రభుత్వానికి లేదా ప్రజలు యావన్మందికి దక్కాలని ఏ ఒక్కరికి దక్కకూడదని నినాదాలు చేస్తూ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ విషయంపై ప్రజలకు పెద్దదిక్కుగా ఉన్న అధికారులు స్పందించకపోవడం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. ఒక వ్యక్తి తన అవసరాల కోసం ప్రభుత్వ భూములు 18 పిల్లర్స్ తో అపార్ట్మెంట్ నిర్మయించుకుంటే రెవెన్యూ యంత్రాంగం ఏమి చేస్తుందని తహసీల్దారును అడిగారు. గతంలో తమకు ఫిర్యాదు చేసిన ఎందుకు స్పందించడం లేదంటూ మహిళలు నినాదాలు చేశారు. తక్షణమే స్పందించి నిర్మాణాలను నిలుపుదల చేయాలని నినాదాలు చేస్తూ తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ విలేకరులతో మాట్లాడితతూ వివాదం కోర్టులో ఉన్నందున తాము జోక్యం చేసుకోలేమని కోర్టుకు విలువ నివ్వాలని అన్నారు. గతంలో నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ చేసిన మాట వాస్తవమే అయినప్పటికీ కోర్టును ఆశ్రయించిన నందు వలన ఈ నెల 9 వరకు వేచి చూస్తామని అన్నారు. తదుపరి కోర్ట్ ఆదేశాల మేరకు అవసరమైతే నిర్మాణాలను పడగొడతామని తెలియజేశారు. దీనిపై వీధి ప్రజలు ఆందోళన చెదనవసరం లేదని సమగ్ర నివేదిక తయారు చేస్తున్నట్లు తెలిపారు. స్టే విషయంపై సంబంధిత శాఖను సంప్రదించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మన్యం బంద్ ను జయప్రదం చేయండి..

విశాలాంధ్ర- వి. ఆర్. పురం: నేడు రెండవ తేదీన జరిగే మన్యం బందును జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పులి సంతోష్ కుమార్ , గిరిజన సంఘం మండల అధ్యక్షులు పూణెం ప్రదీప్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నేడు ఏజెన్సీలో జరుగుతున్నటువంటి ఉపాధ్యాయ నియామకాల్లో 100 శాతం ఉద్యోగాలు గిరిజన యువతి, యువకులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జి ఓ నెంబర్ 3 రద్దు చేయడం వల్ల నేడు ఏజెన్సీలో చదువుకున్న నిరుద్యోగ యువతి యువకుల పరిస్థితి దారుణంగా ఉందని ఆరు శాతం రిజర్వేషన్తో ఉద్యోగనియామకాలు చేపడితేఆదివాసీలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే స్థానిక ఆదివాసీలకు 100% ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణ చేయాలి, ఆదివాసీలకు స్పెషల్ డీఎస్సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, అన్నారు. రేపు జరగబోయే మన్యం బందుకు ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక ,కర్షక,విద్యార్థి ,వ్యాపార, విద్యాసంస్థలు, మేధావులు ,విద్యావంతులు, వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు సహకరించాలనివారు కోరారు.

బంద్ కు మద్దతు తెలుపుదాం : ఎంపీపీ కోరాబు

విశాలాంధ్ర-చింతపల్లి: గిరిజన నిరుద్యోగ బిడ్డల కోసం, ఆదివాసి సమాజం కోసం నేడు నిర్వహించ తలపెట్టిన మన్యం బంద్ కు మద్దతు తెలుపుదామని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ఓట్లను కొల్లగొట్టి ఈ రోజు గిరిజన యువతను నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ మూడును పునరుద్ధరిస్తామని రా కదలిరా సభలో చంద్రబాబు నాయుడు మాట ఇచ్చి ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ మాట నెరవేర్చేందుకు ముఖం చాటేస్తున్నారన్నారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరించక ముందే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి గిరిజన నిరుద్యోగ యువతకు అన్యాయం చేశారన్నారు. అందుకే జీవో నెంబర్ మూడుకు ప్రత్యామ్నాయం చూపాలి లేదా జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ డీఎస్సీలో 2000 ఉద్యోగాలు పొందాల్సిన గిరిజన యువత 1600 ఉద్యోగాలను కోల్పోయిందన్నారు. అందుకే ఆదివాసి యువత కోసం ప్రత్యేక గిరిజన డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక గిరిజన డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలన్న డిమాండ్ తో మే రెండో తేదీన లిమన్యం బంద్లి కు వైకాపా పిలుపునిచ్చిందని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, గిరిజన సమాజం యావత్తు ఈ బందుకు మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.

ఆదివాసీ ప్రత్యక డీఎస్పీ సాధన కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-అరకులోయ: నేడు జరిగే రాష్ట్ర మన్యం బంద్ విజయ వంతం చేయాలని ఆది వాసీ ప్రత్యక డీఎస్పీ సాధన కమిటీ ఆధ్వర్యంలో అరకులోయ గిరిజన సంఘం భవనంలో గోడ పత్రిక కు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వంతాల అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ ఏజెన్సీ ఐటిడిఎ పరిధిలో 766 పోస్టుల్లో ఆదివాసులకు దక్కేది కేవలం 42 పోస్టులు మాత్రమే అన్ని వారు దుయ్యబడ్డారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ అమలు చేయడంతో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందనీ. 94% నివాసం ఉ న్న గిరిజనులకు 6 శాతం ఉద్యోగాలు, 6% నివాసం ఉన్న గిరిజనేతరులకు 94% ఉ ద్యోగాలు కేటాయించడాన్ని ఆదివాసీ ప్రత్యక డీఎస్సీ సాధన కమిటీ తీవ్రంగా ఖండిస్తుదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏజెన్సీలో 100% ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేస్తానని ఇచ్చిన హామీ అమలు చేయాలని ఆదివాసీ ప్రత్యక డీఎస్సీ సాధన కమిటీ మే 2 తేదీన రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ ఆదివాసీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీలో అల్లూరి సీతారామరాజు జిల్లా పాదేరులో 400 పోస్టులకు గాను ఆదివాసీలకు కేటాయించింది 24 పోస్టులు మాత్రమే. రంపచోడవరం, చింతూరు, కె.ఆర్.పురం, ఐటిడిఎ పరిధిలో 1035 పోస్టులకు గాను ఆదివాసీలకు కేటాయించింది 61 మాత్రమే పార్వతీపురం, సీతంపేట, ఐటిడిఎ పరిధిలో ఆదివాసీలకు దక్కింది 10 పోస్టులు మాత్రమే. రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించి ఆదివాసీలను దగా చేసిందన్నారు. ఏజెన్సీలో 100% ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం సాధనకు 2025 మే 2న జరిగే బంద్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసీ ప్రత్యక డీఎస్పీ సాధన కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కిల్లో జగనాథం, హరి, సహదేవ్, డి ఎల్ ఓ జిల్లా నాయకులు కొర్రా ప్రసన్న,ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చట్టు మోహన్, పెసా కమిటీ సభ్యులు ఎం రమేష్, రాజ్ కుమార్, డీఎస్పీ అభ్యర్థులు గుజ్జెల సురేష్ మోహన్ రమేష్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తాం

ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

విశాలాంధ్ర, పార్వతీపురంబీరాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, పేద ప్రజలందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం పురపాలక సంఘంలోను, గ్రామీణ ప్రాంతాల్లో వితంతువులకు నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మేమున్నామన్న భరోసా కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్ దారులు నిద్ర లేవక ముందే సచివాలయ సిబ్బంది పెన్షన్ డబ్బులు పట్టుకొని ఇంటి ముందు ఉండడం ఎంత గర్వకారణం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎవరికైతే పెన్షన్లు రాలేదో వారందరికీ కూటమి ప్రభుత్వం పెన్షన్లు అందించడం జరుగుతుం దని అన్నారు. భర్త చనిపోయిన రెండు నెలలకే వితంతు పెన్షన్ అందించే ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిం దన్నారు. పార్వతీ పురం నియోజవర్గంలో ఎవరైతే తమ భాగస్వాముల ను కోల్పోయారో వారంతా పెన్షన్కు అర్హులేనని, తక్షణమే దరఖాస్తు చేసుకున్నట్లయితే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాశ్ నారాయణ (జయబాబు), టిడిపి పట్టణ కార్యదర్శి మజ్జి వెంకటేష్, కౌన్సిల్ సభ్యులు టి.వెంకటరావు, బడే గౌరునాయుడు, మంత్రి రవికుమార్, టిడిపి నాయకులు గుంట్రెడ్డి రవికుమార్, డాక్టర్ గరిమెళ్ళ భానుప్రసాద్, కోలామధు, సారిక గణేష్,జొన్నాడ శ్రీదేవి, పాలకొండ రాజశేఖర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకోటా అమలు పట్ల హర్షం

విశాలాంధ్ర-పార్వతీపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉద్యోగాల్లో క్రీడాకోటాను రెండుశాతం నుండి మూడు శాతానికి పెంచడం ,పెంచిన కోటాను తక్షణమే మెగా డీఎస్సీ లో అమలు చేయటం పట్ల మన్యం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మంతిని వాసుదేవరావునాయుడు హర్షం వ్యక్తం చేశారు .రాష్ట్ర ప్రభుత్వం ఈసాహసోపేత నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు ,మంత్రి లోకేష్ కు ,క్రీడామంత్రి రాంప్రసాద్ రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ క్రీడా కోట ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు తరగతి గదిలో కూడా విద్యార్థులకు క్రీడలు పట్ల అవగాహన కల్పించి మరెందరో క్రీడాకారులకు తయారు చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఆఉపాధ్యాయుడు నాకు క్రీడా కోటలో ఉద్యోగం వచ్చింది మీరు కూడా చదువుతోపాటు క్రీడల అవసరమని ధైర్యంగా చెప్పి వారిని తరగతి గది నుండి క్రీడా మైదానం వైపు చూసే విధంగా అడుగులు పడనున్నాయన్నారు. అదేవిధంగా అన్ని ఉద్యోగాల్లో కూడా నూతన క్రీడాకోటాను అమలు చేయాలని కోరుతున్నాను మన రాష్ట్రంలో ఉండే క్రీడాకారులకు ఇది ఒకసువర్ణవకాశమని ,ఉద్యోగ భద్రత లభించడం స్థిరమైన జీవితం గౌరవంగా సమాజంలో బ్రతికేందుకు ఇది ఒక మార్గదర్శకంగానున్నదన్నారు.మన రాష్ట్రం క్రీడాంధ్రప్రదేశ్ గా అడుగులు వేయడానికి నాంది అని తెలిపారు.

ప్రతిభతోనే ఉన్నత అవకాశాలు

శాసనసభ్యులు బోనెల విజయచంద్ర



విశాలాంధ్ర-పార్వతీపురం: క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని స్థానిక శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర తెలిపారు. స్థానిక ఆర్.సి.ఎం కార్యాలయ సముదాయం అవరణలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్రాథమిక, ఉన్నత పాఠశాల స్థాయి వేసవి శిక్షణా తరగతులను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తీసుకువచ్చి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. చదువులో మొదటి స్థానం నిలిచిన విధంగానే క్రీడల్లో కూడా జిల్లా ఖ్యాతిని ఇనుమడించాలని ఆకాంక్షించారు. క్రీడా నైపుణ్యం పెంపొందించు కొనేందుకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణ, ఏకాగ్రతకు తోడ్పాటునిస్తాయన్నారు. పిల్లలు ఎంచుకున్న రంగంలో రాణించేవిధంగా తల్లిదండ్రులు ప్రోత్సంచాలని కోరారు. క్రీడాకారులు ఆసక్తి కలిగిన క్రీడా విభాగంలో కఠోర సాధనతో శ్రమించి లక్ష్యాన్ని సాధించాలన్నారు. శిక్షకుల ద్వారా మెళుకువలు తర్ఫీదు పొంది అత్యుత్తమ ప్రతిభను చూపాలని సూచించారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో క్రీడాకారులు ప్రదర్శించిన క్రీడలను తిలకించారు. వేసవి క్రీడా శిక్షణా శిబిరానికి క్రీడా సామాగ్రిని ఎమ్మెల్యే శిక్షకులకు అందజేశారు.జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో క్రీడా మౌలిక సదుపాయాలు కలిగిన 50 కేంద్రాల వద్ద 18 క్రీడా అంశాలలో అథ్లెటిక్-5, ఆర్చరీ-3, బాస్కెట్ బాల్-1, బ్యాడ్మింటన్ 5, బాక్సింగ్ - 2, క్రికెట్-1, చెస్-1, ఫెన్సింగ్-1, హ్యాండ్ బాల్-3, హాకీ-1, కబడ్డీ-3, ఖోఖో-1, కిక్ బాక్సింగ్-1, కరాటే-6, టైక్వాండో-3, స్టాఫ్ బాల్ 1, వాలీ బాల్-8, యోగా- 4 నైపుణ్యం కలిగిన శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయులతో తర్ఫీదు ఇవ్వనున్నట్లు వివరించారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా క్రీడా శిక్షణ శిబిరాల వద్ద ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్స్, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈకార్యక్రమలో జిల్లా విద్యా శాఖాధికారి రమాదేవి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎం.మురళీ కృష్ణ, అంతర్జాతీయ బాక్సర్, అర్జున్ అవార్డు గ్రహీత సీరా జయరాం,ఆర్చరీ జిల్లా కార్యదర్శి డి.టీ.గాంధీ, పి.ఈ.టీలు, పీడిలు, క్రీడాకారులు, తదితరులు, పాల్గొన్నారు. ..

పనుల నాణ్యతా లోపాలు సహించేది లేదు

అవసరమైన పనుల మంజూరుకు అంచనాలు తయారు చేయండి

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-పెదబయలు: మండలంలో ఎగువ పేడపల్లి గ్రామంలో జల్జీవన్ మిషన్ ద్వారా జరుగుతున్నగ్రావిటీ పథకం పనులు నాణ్యతలో లోపాలు ఉంటె సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెదబయలు మండలంలో పలు గ్రామాలు సందర్శించి గ్రామస్తుల తో మాట్లాడారు. గ్రామస్తులు జిల్లా కలెక్టర్ వారికి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పలు సమస్యలపై నివేదించారు. జడిగూడ గ్రామంలో త్రాగునీటి సమస్య ఉన్నందున గ్రావిటీ స్కీం మంజూరు చేయాలని గ్రామస్తులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేసారు. అయితే గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం కింద ఎనిమిది లక్షలు మంజూరై ఉందని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే పనులను ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు గ్రావిటీ పథకానికి సంబంధించిన వారి గ్రామ సమీపంలో కిలోమీటర్ల దూరంలో ఉన్న మంచినీటి ఊటను కలెక్టర్ సందర్శించారు. సదరు ఊట ప్రదేశంలో సక్రమంగా కుండీని నిర్మించి చుట్టుపక్కల ప్లాంటేషన్ చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. అంగన్వాడి కేంద్ర0 మరమ్మత్తులకు అంచనాలు వేసి పంపిస్తే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వనబంగి గ్రామ0లో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనము పూర్తికి కూడా అంచనాలు తయారుచేసి ప్రతిపాదనలు సమర్పించాలని మండల ఇంజనీర్ ను ఆదేశించారు. వనబంగి గ్రామపంచాయతీకి చెందిన గడ్డి వలస గ్రామస్తులు వై. పేడపల్లి నుండి గడ్డి వలస వరకు తారు రోడ్డు మంజూరు చేయాలని, వనబంగి సర్పంచ్ వనబంగి గ్రామ పంచాయతీ పరిధిలోగల దిగువ పేడపల్లి దమ్ము గూడ పనసపుట్టు, తోటలగొంది, దుంబా గూడ గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించాలని కోరగా అందుకు అవసరమైన అంచనాలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీటీసీ, వైస్ ఎంపీపీల అభ్యర్థన మేరకు నిమ్మ గుంట నుండి సీకరి పంచాయితీ లబ్బరి వరకు కిలోమీటర్ వరకు తారు రోడ్డు నిర్మాణం కొరకు కూడా ప్రతిపాదనలు పంపించమని ఆదేశించారు. జడిగూడ గ్రామం నుండి కొర్ర హరికి సదరం సర్టిఫికెట్ ఉన్నప్పటికీ వికలాంగుల పింఛను మంజూరు కావట్లేదని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా తదుపరి ప్రభుత్వం ఉత్తర్వులు వచ్చిన తర్వాత పింఛను మంజూరుకు ప్రతిపాదించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణయ్య తాసిల్దార్ జి. రంగారావు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, గ్రామీణ నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మత్స్యలింగం, మండల ఇంజనీరింగ్ అధికారి శివరామయ్య, ఫైర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాముడు, డి ఆర్ డి ఎ ఏపీఎం దేవమంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఏపీఓ సూరిబాబు, వైస్ ఎంపీపీ శ్రీ కొర్ర రాజబాబు, కన్సల్టెంట్ శ్రీ పార్థసారథి, వనబంగి గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్రా కాసులమ్మ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏలో వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభం



విశాలాంధ్ర-సీతంపేట: శాప్ స్పోర్ట్స్ అథారిటీ ఆంధ్ర ప్రదేశ్ ఆదేశాల మేరకు, ప్రాజెక్ట్ ఆఫీసర్ యశ్వంత్ కుమార్ రెడ్డి ఐటిడిఏ సీతంపేట వారి ఆధ్వర్యంలో వివిధ క్రీడల్లో వేసవి శిక్షణ శిబిరాలు ఐటిడిఎ గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో ఈరోజు ప్రారంభించ బడ్డాయి. ఈ శిక్షణ తరగతులు నెల రోజుల పాటు జరుగును. బాస్కెట్ బాల్, హాకీ, అథ్లెటిక్స్, మరియు బ్యాడ్మింటన్ క్రీడల్లో శిక్షణ ఇవ్వబడును. ఈ శిక్షణ శిబిరాలు ఐటీడీఏ సీతంపేట కు సంబంధించిన పాలకొండ ఆశ్రమ ఉన్నత పాఠశాల మరియు భామిని మోడల్ పాఠశాలలో క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానందం, శిక్షకులు ఎస్ ఈశ్వరరావు, ఎం దిలీప్, రాజేష్ మరియు రమేష్ తదితరులు పాల్గొన్నారు

అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తాం...

ఎమ్మెల్యే విజయచంద్ర



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, పేద ప్రజలందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం ఉదయం 1, 3, 27 వార్డులకు చెందిన వితంతువులకు నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మేమున్నామన్న భరోసా కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్ దారులు నిద్ర లేవక ముందే సచివాలయ సిబ్బంది పెన్షన్ డబ్బులు పట్టుకొని ఇంటి ముందు ఉండడం ఎంత గర్వకారణం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎవరికైతే పెన్షన్లు రాలేదో వారందరికీ కూటమి ప్రభుత్వం పెన్షన్లు అందించడం జరుగుతుందని అన్నారు. భర్త చనిపోయిన రెండు నెలలకే వితంతు పెన్షన్ అందించే ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.పార్వతీపురం నియోజవర్గంలో ఎవరైతే తమ భాగస్వాములను కోల్పోయారో వారంతా పెన్షన్కు అర్హులేనని, తక్షణమే దరఖాస్తు చేసుకున్నట్లయితే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాశ్ నారాయణ (జయబాబు), టిడిపి పట్టణ కార్యదర్శి మజ్జి వెంకటేష్, కౌన్సిల్ సభ్యులు టి.వెంకటరావు, బడే గౌరునాయుడు, మంత్రి రవికుమార్, టిడిపి నాయకులు గుంట్రెడ్డి రవికుమార్, డాక్టర్ గరిమెళ్ళ భానుప్రసాద్, కోలామధు, సారిక గణేష్,జొన్నాడ శ్రీదేవి, పాలకొండ రాజశేఖర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మికులు అందిస్తున్న సేవలు కొనియాడబడదగినవి

ఎంపీడీవో శ్రీనివాసరావు



విశాలాంధ్ర-చింతపల్లి : ప్రతి రంగంలోనూ కార్మికులు అందిస్తున్న సేవలు కొనియాడబడదగినవని ఎంపీడీవో యూ ఎస్ వీ శ్రీనివాసరావు అన్నారు. కార్మికుల దినోత్సవం అయిన మే డే ను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల రక్తం చిందించి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాల కోసం వివిధ రంగాల కార్మికులు మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం స్వాగతించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా కార్మికుల శ్రమను ఆదరించి వారి శ్రమకు తగిన ప్రతిభను వెలిగిద్దాం అంటూ నినదిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉద్యోగులతో పాటు సచివాలయ సిబ్బంది వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి :3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
శుక్రవారం 2, మే 2025

ఇప్పలవలస గ్రామస్మశానవాటికలో శ్రీకాశీ విశ్వనాథేశ్వర విగ్రహం ప్రతిష్ట

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని ఇప్పలవలస గ్రామంలోని స్మశాన వాటికలో శ్రీకాశీ విశ్వనాథేశ్వర విగ్రహాన్ని గురువారం గ్రామానికి చెందిన దోకల భాస్కర్ రావు ప్రతిష్ట చేశారు. ఈఆవిష్కరణ గ్రామ ప్రజలకు శ్రేయస్కరం కలిగిస్తుంది అని,స్వర్గస్తులైనవారికి చిట్టచివరిగా చేరే చోట శివునిఇల్లు అంటారనే నానుడిగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈకార్యక్రమం విజయవంతం కావటానికి నాకు సహకరించిన కుటుంబ సభ్యులకు ,ఇంతటి అవకాశం కలిపించిన ఆశివయ్యకు ఎల్లపుడు సేవచేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో కుటుంబసభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా మేడే వేడుకలు

ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక ఆర్టీసీ ప్రాంగణంలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు పి.ఎల్ నాయుడు జండా ఎగరవేశారు. ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరిపి శ్రీనివాసరావు మేడే గురించి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ , సెక్రటరీ కత్తిరి నరసింగరావు, ప్రెసిడెంట్ డి ఏ నాయుడు, డిపో నాయకులు ఆర్ నాగరాజు,ఆర్ఎస్ సాహు, బీడీ నాయుడు , బి ఆనంద్, ప్రభ, సరిత కుమారి, డిఎస్ చలం ఉద్యోగులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురంలో...

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: మండలం ఎల్విన్‌పేటలో కార్మికుల దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసి కార్మికుల కోసం వారి హక్కుల కోసం పోరాడిన నాయకులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పువ్వుల ప్రసాద్, రామ్మూర్తి మాట్లాడుతూ భారతదేశంలో మొదటిసారిగా 1923లో చెన్నైలో మే డేను జరుపుకున్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం కార్మిక సంఘాలు మే డే ను నిర్వహిస్తున్నాయి. మే డే కేవలం ఒక సెలవు దినం కాదు. ఇది కార్మికుల ఐక్యతకు, వారి పోరాట స్ఫూర్తికి చిహ్నం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి,పువ్వుల ప్రసాదరావు, తోయక గోపాలరావు, ప్రసాద్, పకీరు, కార్మికులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మేడే

విశాలాంధ్ర-హుకుంపేట: మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక కార్మిక సంఘం నాయకులు సిద్దేశ్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినో త్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మేడే కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ కార్మికులు తమ రక్తం దారబోసి పోరాడి కనీస వేతనాలు, సౌకర్యాలు సాధించుకున్న రోజే మేడే అన్నారు. దేశంలో కార్మికులు, కర్షకులు తీవ్ర దోపిడీ గురవుతున్నా రని సమాన పనికి సమాన వేతనం నెలకు రూ 26 వేలు అందటం లేదనీ, లేబర్ బోర్డు ద్వారా కార్మికుల కు అందాల్సిన సొమ్ము అందటం లేద ని,కార్మికుల సొమ్మును దారి మళ్లించి , కష్టాలు పాలు చేస్తున్నారని, పోరాటాల ద్వారానే కార్మిక చట్టాలు అమలై కనీస వేతనం,సౌకర్యాలు అందుతాయని, ఎర్ర జెండా అధికారంలో ఉన్న చైనా, క్యూబా, నేపాల్, ఇతర దేశాల్లో అందరికి ఉద్యోగాలు,అందరికి ఉపాధి, ఇల్లు, ఉచిత విద్యా అందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీ హెచ్ పీవీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షు డు నిక్కుల పాపారావు, గిరిజన మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సొంటేన హైమావతి, పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నిమ్మలపాలెంలో నేడే వేడుకలు : సిటూ

విశాలాంధ్ర-కొయ్యూరు: దేశంలో ఎందరో కార్మికులు శ్రమజీవులు శ్రమించిన పోరాట ఫలితమే నేటి కార్మిక దినోత్సవం జరుపుకోవడం మన అదృష్టం అని మండల సిఐటియు నాయకులు అప్పలనాయుడు పేర్కొన్నారు మేడేను పురస్కరించుకొని మండలంలోని డౌనురు పంచాయతీ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో నిమ్మలపాలెంలో గ్రామంలో మే డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని జెండాను పార్టీ శాఖ కార్యదర్శి గేమిలి సోమయ్య, తాంబిలి చిట్టిబాబు ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో మండల పార్టీ కమిటీ సభ్యులు పీసా కమిటీ కార్యదర్శి గెమ్మెలి రాజు భీమరాజు భారతి ఉపాధి హామీ కూలీలు తదితరులు ఈ మేడ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

విఆర్‌పురంలో మేడే వేడుకలు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మేడే ఉత్సవాలు మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి 10 గంటలకల్లా మండలంలోని మారుమూల గ్రామాల లో మేడే కార్యక్రమాలు నిర్వహించుకుని ముఖ్య నాయకత్వం, అందరూ కలసి వి ఆర్ పురం నుండి రేఖపల్లి కూడలిలోని ప్రధాన స్తూపం వద్దకుర్యాలీ ద్వారా రావడం జరిగింది. ప్రధాన సెంటర్లో అమరవీరుల స్తూపం వద్ద సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సున్నం రాజులు జెండాను ఎగరవేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడే ఆవశ్యకతను మేడేకు కార్మికులకు ఉన్నటువంటి సంబంధాన్ని కార్మిక ,కర్షకుల ,పక్షాన సిపిఎం పార్టీ పోరాటాన్ని ప్రజల అనుబంధాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీ పూణెం ప్రదీప్ కుమార్, సర్పంచులు వేట్టి లక్ష్మి, కారం బుచ్చమ్మ, మండల కమిటీ సభ్యులు పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామమూర్తి, కారం సుందరయ్య, వడ్లాది రమేష్, సిపిఎం సీనియర్ నాయకులు పంకు శ్రీరామ్ మూర్తి గుండుపూడి లక్ష్మణరావు, చీరపు తాతబాబు, సోడే మల్లయ్య, కుంజా.కన్నయ్య చిక్కాల.రామారావు,పండ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ సున్నం నాగమ్మ, నాలారపు ప్రకాష్ రావు, పీసా కమిటీ సారా పాండురాజు, చింటూ, చిన్ని, సుబ్బారావు, సిఐటియు మండల కార్యదర్శి రాజేశ్వరి, రంగమ్మ, కనకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మేడే"ఉత్సవాలు...సీటూ ఆధ్వర్యంలో కార్మికుల ర్యాలీ

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్/బెలగాం : ప్రపంచ కార్మిక దినం "మేడే" సందర్భంగా గురువారం పార్వతీపురం పాత బస్టాండు, బెలగాం, ఆర్టీసీ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో 12 చోట్ల సిఐటియు జెండాలను ఆవిష్కరించి పాత బస్టాండ్ నుంచి మెయిన్ రోడ్డు మీదగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గొర్లి వెంకటరమణ, బి.వి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు తదితరులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నేడు కార్మికులు, ఉద్యోగులు తమ హక్కుల సాధనకు భవిష్యత్తు పోరాటాలకు నాంది పలుకుతూ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. పారిశ్రామికీకరణ ప్రారంభమైన రోజులలో యూరోప్ లో ప్రారంభమైన కార్మిక వర్గాలు పోరాటాలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాయని ఆ పోరాటాలను అణచి వేసేందుకు అప్పటి పాలకవర్గాలు తీవ్ర నిర్బంధాన్ని కార్మికులపై ప్రయోగించాయని ఆ నిర్బంధాల నుండే ఎర్రజెండా ఉద్భవించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి. సూరిబాబు, శ్రామిక మహిళా సంఘం నాయకులు బి. లక్ష్మి, మున్సిపల్ యూనియన్ నాయకులు చీపురుపల్లి సింహాచలం, నాగవంశం మల్లేష్, నాగవంశం శంకరరావు, మామిడి శివ, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి. కృష్ణ, పి. లక్ష్మణ, ఆటో యూనియన్ నాయకులు, శంకర్రావు, మల్లేష్, సింహాచలం, ఆర్టీసీ కళాసీ యూనియన్ నాయకులు అప్పలనాయుడు, భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో ఘనంగా మేడేఉత్సవాలు

విశాలాంధ్ర-సీతానగరం: ప్రపంచ కార్మిక దినం మేడేసందర్భంగా గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్దనుంచి మెయిన్ రోడ్డు మీదగా ర్యాలీ నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ, వ్యవసాయ కార్మిక సంఘంజిల్లాఅధ్యక్షులు రెడ్డి ఈశ్వరరావుతదితరులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నేడు కార్మికులు, ఉద్యోగులు తమ హక్కుల సాధనకు భవిష్యత్తు పోరాటాలకు నాంది పలుకుతూ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు.. నేటి పాలకులు అప్పటి త్యాగాల ఫలితంగా ఏర్పడిన కార్మిక చట్టాలను కూడా రద్దుచేసి మరలా పనిగంటలు పెంచేందుకు,ఉద్యోగ భద్రత లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఈ కుట్రలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం "మేడే" స్ఫూర్తితో ఉద్యమించాలని, మనదేశంలో 48 కార్మిక చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిస్తే, ఆ చట్టాలన్నిటిని రద్దు చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని, ఈ ప్రయత్నాన్ని కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.అందులో భాగంగా మే 20 న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు, కర్షకులు జయప్రదం చేయడం ద్వారా కార్మిక, కర్షక ఐక్యత ప్రపంచానికి చాటాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి గంటా జ్యోతిలక్ష్మి, శ్రామిక మహిళా నాయుకులు వెన్నెల రామలక్ష్మి, మధ్యాహ్నం భోజనం పథకం నిర్వాకులు సంఘం జిల్లా కార్యదర్శి వై శాంతి కుమారి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆర్,రాము, గ్రీన్ అంబాసిడర్ యూనియన్ నాయకులు జలుమూరు గౌరీ, తోలాపు రమేష్, ఆర్,శంకర్ రావు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తే పోరాటం తప్పదు.

విశాలాంధ్ర-చింతపల్లి : కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి చికాగో లో కార్మికుల రక్తం చిందించి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖూనీ చేస్తున్నాయని సిఐటియు జిల్లా నాయకులు పాంగి ధనుంజయ్ అన్నారు. మండలంలోని తాజంగి ,చింతపల్లి మండల కేంద్రంలో వివిధ రంగాల కార్మికులు మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన కార్మికులతో కలిసి సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని, ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పట్ల ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకోవడం కోసం కార్మికులు ఆ పోరాటంలో తుపాకి తూటలకు నెత్తురు చిందించి కార్మికుల హక్కులు సాధించుకున్న రోజు "మేడే" అన్నారు. కానీ ఆ హక్కుల్ని కాలరాస్తు కేంద్ర, రాష్ట్ర బిజెపి,టిడిపి కూటమి ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై కార్మికుల శ్రమ దోపిడీ చేసి తమ రక్తాన్ని పీల్చుతున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సాగిన చిరంజీవి ,మండల కమిటీ సభ్యులు కొర్ర హేమంత్ కుమార్(పండు), మజ్జి రాంబాబు,లోవరాజు, అంగన్వాడి యూనియన్ మండల నాయకులు పండా నీలమ్మ , చెల్లాయమ్మ, మినుముల జ్యోతి, వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ఘనంగా మేడే ఉత్సవాలు

విశాలాంధ్ర -జియ్యమ్మవలస: మండల కేంద్రమైన జియ్యమ్మవలసలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని (మేడే) పురస్కరించుకొని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు పి. సరళకుమారి ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నేడు కార్మికులు, ఉద్యోగులు తమ హక్కుల సాధనకు భవిష్యత్ పోరాటాలకు నాంది పలుకుతూ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కూరంగి సీతారాం, మండల అధ్యక్షులు డి. వెంకటరత్నం, అంగన్వాడీ మండల అధ్యక్షురాలు ఎన్. లక్ష్మి, టి. గౌరీశ్వరి, జి రాణిదేవి, జి. సుభద్ర, జె. రాములమ్మ, ఎ. హైమావతి తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో హక్కులు,ఐక్యతను కాపాడుకుందాం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: మేడే స్ఫూర్తితో హక్కులు ఐక్యతను కాపాడుకుంటూ ముందుకు సాగుదామని సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షులు పి రామరాజు గురువారం పిలుపు నిచ్చారు,గురువారం రాజవొమ్మంగిలో మేడే సంబరాలు సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,తొలుత సిఐటియూ జెండాను సీనియర్ నాయకురాలు ఎన్ మంగ ఎగరవేశారు, అనంతరం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి కార్మికులు పెద్ద సంఖ్యలో అల్లూరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు,మానవహారం చేపట్టి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి మేడే వర్ధిల్లాలి అంటూ బిగ్గరగా నినాదించారు, అనంతరం జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఈ రామరాజు యుటిఎఫ్ గిరిజన సంఘం ఇతర ప్రజా సంఘాల నాయకులు పి రామరాజు,డి పైడిమల్లు, ఎన్ అచ్చారావు,కె వెంకటలక్ష్మి,కొండ్ల సూరిబాబు,టి.శ్రీను,తదితరులు మాట్లాడుతూ. ప్రపంచంలోని అనేక పెట్టుబడిదారీ దేశాల్లో సంక్షోభం మరింత తీవ్రమవుతోందని,ఆ సంక్షోభ భారాలను శ్రామికులపై వేయడం, వాటికి వ్యతిరేకంగా పెరుగుతున్న కార్మికవర్గ పోరాటాలు,ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి మూలంగా అమెరికాతో సహా అనేక దేశాల్లో అధికార పార్టీలు ఎన్నికలలో ఓటమి చెందాయన్నారు, ఉద్యోగ,ఉపాధ్యాయులు, కార్మికులు సమస్యలు పరిష్కారం కావాలంటే కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు,అనంతరం అంగన్వాడీ వర్కర్లు చిన్నారులు ప్రదర్శించిన కోలాటం,దింసా,కార్మిక సంఘాల గీతాలకు లయబద్ధంగా చేసిన నృత్యాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి,ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆశ తాపీ మేస్త్రీ ఎలక్ట్రికల్ హమాలి గిరిజన సంఘం డివైఎఫ్ఐ,యూటీఎఫ్ సిపిఎం,ప్రజాసంఘాల నాయకులు.సిహెచ్ కుమారి,ఎన్ వీరబాబు, ఎన్ అచ్చారావ్,కె జగన్నాధం,ఎం రమేష్, సిహెచ్ రాంబాబు,కె రాంబాబు,ఎ యోహాన్, బద్రి,ఎన్ రామకృష్ణ,ఎస్ నాగు,సత్యవతి, అమ్మిరాజు, రత్నం, మోహన్,పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ ఆలయ దసవ వార్షికోత్సవం

ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి బాలరాజు. రాధమ్మ దంపతులు



విశాలాంధ్ర -చింతపల్లి: మన్య ప్రాంత ఆరాధ్య దైవం, చింతపల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దసవ (10వ) వార్షికోత్సవాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాల రాజు, రాధ దంపతులు గురువారం ఘనంగా నిర్వహించారు. గడచిన పదేళ్ల క్రితం మే 1న ప్రారంభించిన ఈ ఆలయంలో ప్రతి ఏటా మే 1న ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆచరించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా పదవ వార్షికోత్సవమైన ఈ ఏడాది కూడా భక్తులు భారీ ఊరేగింపుగా వచ్చి ముత్యాలమ్మ అమ్మవారికి ఘనంగా సారే సమర్పించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు సోదరుడు వినాయక రావు, వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల బేతాళుడు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేశెట్టి సత్యనారాయణ (సతీష్) తదితరులు పాల్గొన్నారు.

మే డే పండుగ కాదు... హక్కులదినం...



విశాలాంధ్ర-బలిజిపేట: మే డే పండుగ కాదు. హక్కులదినం. తమ హక్కుల కయి పోరాడే దీక్షా దినం. బలిజిపేటలో ప్రజాసంఘాల కార్యాలయం దగ్గర జండా ఆవిష్కరించిన సీనియర్ నాయకులు సత్యనారాయణ అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను పాలకవర్గం క్రమంగా బలహీన పరు స్తోంది, రద్దు చేస్తోంది, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్పులు చేస్తోంది. ఆ విధంగా మే డే హక్కులదినంగా గాక, ఉన్న హక్కులను కాపాడుకొనే దినంగా పరిణమించింది. కార్మికులు పోరాడి సాదిం చుకున్న హక్కులన్నింటిని కుదించి 4 కోడ్ లు గా మార్పుచేసారు. దానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడుతూనే వుంది మే డే స్ఫూర్తితో మే 20 దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ సమ్మెలు జయప్రదం చేయాలి. పౌరులంతా తమ హక్కుల సాధనకు పూనుకోవాలి, ఉద్యమించాలి అన్నారు కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు దాలమ్మ సావిత్రి అప్పారావు భానుమూర్తి తిరునాధ బలరాం నాయుడు నల్ల ఈశ్వరరావు లక్ష్మి వెన్నెల వేణు పైల సత్యనారాయణ. సుబ్బయ్య చక్రి వి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అమరావతికి కూటమి నాయకుల ప్రయాణం



విశాలాంధ్ర-జి.మాడుగుల: రాష్ట్ర రాజదాని అమరవతిని పున:ప్రారంభానికి విజయవాడ విచ్చేస్తున్న దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడి సభకు మండలం నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ప్రభుత్వ సిబ్బంది గురువారం ఇక్కడి నుంచి ప్రత్యేక బస్సులో తరలివెళ్లారు. వీరిలో ఎంపీపీ అప్పలరాజు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు వంతాల కొండలరావు, ప్రధాన కార్యదర్శి కిముదు కల్యాణం, నాయకులు భీంబాబు, అప్పారావు, ఈశ్వరరావు, కూటమి నాయకులు, ఎంపీడీవో, వెలుగు కార్యాలయాల సిబ్బంది ఉన్నారు.

దోమల నివారణ మందు పిచికారీని పర్యవేక్షించిన డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర-బెలగాం : దోమల నివారణకు చేపడుతున్న ఐఆర్ఎస్ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. గురువారం ప్రారంభమైన ఐఆర్ఎస్ కార్యక్రమాన్ని ఎఎంఓ డి. సూర్యనారాయణతో కలిసి అడారి పంచాయతీలో గల గేదెగుమ్మివలసలో వైద్య సిబ్బంది నిర్వహించిన స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఇంటింటికి దోమల మందు పిచికారీ చేస్తున్న తీరును దగ్గరుండి గమనించారు. ఇళ్లల్లో గల అన్ని గదుల్లోనూ పిచికారీ జరగాలని, అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. పిచికారీ పూర్తయిన ఇళ్లకు మార్కింగ్ తప్పనిసరిగా వేయాలని సిబ్బందికి సూచించారు. స్ప్రేయింగ్ చేపడుతున్న సిబ్బంది ఐఆర్ఎస్ ద్రావణాన్ని ఎలా తయారు చేస్తున్నదీ దగ్గరుండి పరిశీలించారు. ఎసిఎం 5% పొడిని ఐఆర్ఎస్ ద్రావణానికి వినియోగించడం జరిగింది. స్ప్రే చేస్తున్న సిబ్బంది రక్షణ కవచాలైన మాస్క్, కళ్లజోళ్ళు, చేతి తొడుగులు తప్పక ధరించాలన్నారు. కార్యక్రమ అనంతరం స్ప్రే పరికరాలను జనావాసాలకు దూరంగా శుభ్రపరచాలన్నారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ గ్రామస్తులతో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ కె. కౌశిక్, సబ్ యూనిట్ అధికారి ధనుంజయ, ఎంటిఎస్ రామకృష్ణ, సూపర్వైజర్ కృష్ణంరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వితంతువులకు అందని పెన్షన్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ఇటీవల భర్త మృతి చెంది వితంతువులైన వారికి ప్రభుత్వం ఈ నెల ఒకటో తేదీ నుంచి పెన్షన్ మంజూరు చేస్తామని చెప్పడం తప్ప అది ఆచరణలో కనబడలేదు. ఈ విధంగా వితంతువుల పెన్షన్ కోసం మండలంలోని 125 మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారికంగా మండల పరిషత్ వర్గాలు లెక్కలు చెబుతున్నాయి. వాస్తవానికి ప్రభుత్వం ప్రతినెల 10,662 మంది పెన్షన్ దారులకు గాను సుమారు 4.5 కోట్ల రూపాయలను ప్రతినెల పెన్షన్ సొమ్ముగా పంపిణీ చేస్తున్నారు. ఈ నెలలో కూడా గత నెల మాదిరిగానే పెన్షన్ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందే తప్ప కొత్తగా వితంతువుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇంకా అనుమతులు గాని ప్రభుత్వం నుంచి నిధులు గాని రాలేదు. గురువారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శత శాతం పూర్తయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పెన్షన్ దారులకు వారి వారి ఇళ్ల వద్దకెళ్లి సంబంధిత అధికారులు పెన్షన్ అందజేశారు. చాలావరకు గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులు, వికలాంగులు ఉపాధి హామీ పనులకు వెళ్లిపోవడంతో నేరుగా పనులు జరిగిన చోటికి వెళ్లి వారి వేలి ముద్రలు సేకరించి పెన్షన్ నగదును అందజేశారు. పనులు చేస్తున్న చోటుకే అధికారులు వచ్చి పెన్షన్ సొమ్మును అందజేయడంతో పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో అధికారి యంత్రాంగంతో పాటు కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు..

విశాలాంధ్ర-వై.రామవరం: వై.రామవరం లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిటూ మండల కార్యదర్శి కె.శాంతిరాజు ఆధ్వర్యం లో తహసీల్దార్ కార్యాలయం వద్ద మేడే జండా ను ఆవిష్కరించారు.బస్ సెంటర్ వరకు ర్యాలీ గా వెళ్ళి కార్మికుల హక్కులు,సమస్యల పై నినాదాలు చేశారు. కార్యక్రమం లో సిఐటియూ అంగన్వాడీ కార్యకర్తలు జి.బేబీ రాణి,కె.బుల్లమ్మ,అమ్మాని, వీరలక్ష్మి,రాజు లమ్మ పలు రంగాల కార్మికులు పాల్గొన్నారు.

ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించనున్న అమరావతి రాజధాని

మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజక వర్గం అనంతగిరి మండలం చిలకలగెడ్డ గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అనంతరం విలేకరులతో ప్రత్యేక సమావేశం లో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు కూటమి ప్రభుత్వం అమరావతి 2.0 కు శ్రీకారం చుట్టింది. 65 వేల కోట్లతో 217 స్క్వేర్ కిలోమీటర్లతో 8 వేల 3వందల 52 స్క్వేర్ కి.మీ విస్తీర్ణంలో రాజధాని అమరావతి రూపుదిద్దుకోబోతుంది. అమరావతి రాజధాని ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించనుంది. అమరావతి నగర విద్యుత్ అవసరాల నిమిత్తం 2,700 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని వినియోగించుకునేలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయి. రాజధానిలో పునర్నిర్మాణ పనులకు రూ. 48,012.67 కోట్ల వ్యయంతో ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి 15 వేల కోట్ల రుణం మంజూరైంది. జర్మనీకి చెందిన డెవలప్మెంట్ బ్యాంకు కేఎఫ్ డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్లు రుణం పొందేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేపట్టారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలు పూర్తి చేసి, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మరో 4,400 కోట్లు నిధులు మంజూరు చేసింది. మొత్తం 15,400 కోట్లు అమరావతి నిర్మాణానికి హడ్కో రుణ సదుపాయం కల్పించడం హర్షణీయం. ప్రజా రాజధాని అమరావతి పూర్తయితే 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతుంది. అమరావతి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సినవసరం లేదు. ప్రభుత్వ ఆదీనంలో ఉన్న భూమిని దశలవారీగా అమ్ముతూ రాజధాని నిర్మాణానికి చేసిన అప్పులను వడ్డీలతో సహా చెల్లించవచ్చు. మిగిలిన డబ్బుని 175 నియోజకవర్గాల అభివృద్ధికి వినియోగించుకోవచ్చు. రాజధానిలో నిర్మాణాలు అన్నీ పోగా మిగిలిన రూ.2 లక్షల కోట్ల పైబడి విలువైన మిగులు భూములు అమరావతిలో ఉన్నాయి. పదేళ్ల తరవాత సైబరాబాద్ వద్ద పెరిగినట్లు ఇక్కడ భూములు విలువ ఎకరం 50 కోట్లకు పైగా పెరుగుతుంది. అమరావతిలో ప్రభుత్వం నిర్మించే హౌసింగ్ ప్రాజెక్టుల్లో రూఫ్ టాప్ సోలార్ పవర్ సిస్టమ్స్ నిర్మించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అమరావతిలో నిర్మించబోయే గవర్నమెంట్ కాంప్లెక్స్, ప్రభుత్వం కార్యాలయాలు గ్రీన్ బిల్డింగ్ స్టాండర్స్కు తగిన విధంగా ఉంటాయని ప్రభుత్వం స్పష్ట్ చేసింది. అమరావతి టౌన్ ప్లానింగ్ అధికారులు అమరావతి పరిధిలో 415 కెడ్యూ రూఫ్టాప్ సోలార్ ప్యానల్స్ ను 16 అంగన్ వాడీ సెంటర్లు, 14 ఈ-హెల్త్ సెంటర్లు, 13 పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశారు. రాజధాని ప్రాంతంలో ఫేజ్-2 భూ సమీకరణ ప్రతిపాదిత ప్రాంతాలు తుళ్లూరు, అమరావతి, తాడికొండ, మంగళగిరి మండలాల పరిధిలోని మొత్తం 11 గ్రామాల్లో 18,080 హెక్టార్లు (సుమారు 44,670 ఎకరాలు) భూములను తీసుకోవాలనేది ఆలోచన. తుళ్లూరు మండలం హరిశ్చంద్రాపురంలో మొత్తం గ్రామంలోని 2,429.05 ఎకరాలు, వడ్డమానులోనూ పూర్తిగా 1,937.31 ఎకరాలు. పెదపరిమిలో పాక్షికంగా 6,513.69 ఎకరాలు సమీకరించాలని సీఆర్డీఏ ప్రతిపాదించింది. అమరావతి రైతులకు న్యాయం చేయాలని అమరావతిని దేశ రాజధాని లో ఒకటి గా ఉండాలని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు క్లస్టర్ ఇన్చార్జిలు జోగులు నిర్మల యూనిట్ ఇన్చార్జిలు లక్ష్మణరావు సుందరరావు సమర్ది దోన్ను టీడీపీ నాయకులు సన్నీ బాబు అప్పలస్వామి తిరుపతి దేముడు శ్యామ్ శ్యామ్ కో ఆప్షన్ సభ్యులు మదీనా మాజీ ఎంపీటీసీ కొండమ్మ సమర్ది దోన్ను ఆనంద్ అప్పల స్వామి వైస్ సర్పంచ్ కొండమ్మ వెంకటి గౌరీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ మొదలుపెట్టిందే ఎన్టీఆర్...

రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి :అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం చిలకలగెడ్డ పంచాయతీలో భ మండల అధ్యక్షులు బుజ్జి బాబు అధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించి వృద్ధులకు వితంతులకు పెన్షన్ పంపిణీ చేశారు అనంతరం గ్రామస్తులు తో మాట్లాడి గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నాడు స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వృద్ధుల వికలాంగుల అభ్యున్నతి కోసం నాడు స్వర్గీయ ఎన్టీ రామారావు గారు ఆలోచన విధానమే నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వృద్ధులకు 4000 పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని వికలాంగులకు 6000 ఒంటరి మహిళలకు 4000 రూపాయలు అలాగే చికిల్ సెల్ ఎనిమియా వారికి పది వేలు కఠినమైన వ్యాధి అంటే పెరాల్సిస్ వ్యాధి వారికి 15000వేల రూపాయలు వీడో 4000 రూపాయలు ఇస్తున్నామని నాడు నారా చంద్రబాబు నాయకత్వంలో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసుకున్నామని అభయస్తం ద్వారా మహిళలకు 500 రూపాయలు ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసి పరిపాలన చేశారని భవిష్యత్తులో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడతామని విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అలాగే కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుతున్నానని ఈ సందర్భంగా జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కుమార్ సచివాలయ సిబ్బంది మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు క్లస్టర్ ఇన్చార్జిలు జోగులు నిర్మల యూనిట్ ఇన్చార్జిలు లక్ష్మణరావు సుందరరావు సమర్ది దోన్ను జీసీసీ డైరెక్టర్ దాసరి లక్ష్మీ టీడీపీ నాయకులు సన్నీ బాబు అప్పలస్వామి తిరుపతి దేముడు శ్యామ్ శ్యామ్ కో ఆప్షన్ సభ్యులు మదీనా మాజీ ఎంపీటీసీ కొండమ్మ సమర్ది దోన్నుచిరంజీవి ఆనంద్ అప్పల స్వామి వైస్ సర్పంచ్ కొండమ్మ వెంకటి గౌరీ దుంబెరి శ్యామ్ కృష్ణ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముడుపుల పూజలకు అనూహ్యస్పందన

విశాలాంధ్ర-సీతానగరం: మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామిఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ముడుపుల పూజలను చేశారు. ఆలయ ప్రధానఅర్చకులు పీసపాటిశ్రీనివాసాచార్యులు,పీసపాటి రామానుజాచార్యులఆధ్వర్యంలో ఈపూజలను నిర్వహించారు.భక్తులుతెచ్చిన వివిధరకాల పూలదండలు,పూలు, కొబ్బరికాయలు అరటిపళ్లు,కుంకుమ, పసుపుతో స్వామివారి ప్రధానగుడి కళకళలాడింది.వేసవి ఎండలను సైతం భక్తులు లెక్కచేయక వేలాదిమంది తరలిరావడంతో ఆలయ ప్రాంగణం అంతా కిటకిటలాడింది. భక్తులు వచ్చే ప్రైవేటు వాహనాల్లో సీతానగరం కిటకిట లాడుతూ కనిపిస్తుంది.నిర్మలమైన మనస్సుతో భక్తులు 27సార్లు ముడుపులు పట్టుకొని ఓంశ్రీలక్ష్మీనరసింహస్వామి అంటూ ప్రదక్షిణలను చేస్తూ స్వామివారికి పూజలు చేస్తున్నారు.పూజలు పూర్తయ్యాక తీర్థప్రసాదాలు స్వీకరించి తరలి వెళ్తున్నారు. భక్తులకు మంచినీటి సౌకర్యంతోపాటు మిట్ట మధ్యాహ్నంలో మజ్జిగను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈపూజలలో ఆలయధర్మకర్త చెలికాని వెంకటగోపాలకృష్ణ-భారతిదంపతులు, జిల్లాలోని పలువురు అధికారులు, వ్యాపారవేత్తలు, ప్రజా ప్రతినిధులు నాయకులు, విద్యార్థిని విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించడం గమనార్హం. ఆలయ ప్రధానఅర్చకులతో పాటు టీటీడీ ధర్మ ప్రచారకర్త కె. శ్రీనివాసాచార్యులు,పవన్ ఆచార్యులు, మురారి, మనోజ్ ఆచార్యులు ,కృష్ణమోహన్ ఆచార్యులు, విహారి, శ్రీకరాచార్యులుదగ్గరుండి పూజలు చేయించడంతోపాటు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసారు. ఆలయం లోపల, వెలుపల భక్తులతోపాటు అక్కడ ఏర్పాటు చేసిన దుకాణాల సముదాయంలు, వాహనాలతో కిటకిట లాడుతుంది.

మండల స్థాయి అధికారులతో ప్రత్యేక అధికారి సమావేశం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన కర్రి ధర్మారావు అధ్యక్షతన మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయతీ విస్తరణ అధికారి టి. కొండలరావు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో మండలంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో ఆయన మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడపాలని జిల్లా స్థాయిలో మండలాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆయన అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి లేకుండా చూడాలని ప్రజలకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఎంపీడీవో శంభంగి రమేష్ మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తూర్పు ఏజెన్సీ లో గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి పర్యటన

రబ్బరు , జీడీ పిక్కల ప్రాసెసింగ్ యూనిట్ల పరిశీలన

సెక్టారల్ అధికారుల తో కీలక సమావేశం

విశాలాంధ్ర-రంపచోడవరం : ఏజెన్సీలోని గిరిజనుల అభివృద్ధికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది దృష్టి పెట్టాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో వివిధ శాఖలకు సంబంధించిన సెక్టార్ అధికారులతో గిరిజనుల అభివృద్ధిపై గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్ వారితో పాటు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులు కట్టా సింహాచలం, అపూర్వ భారత్, డీఎఫ్ఓ రవీంద్ర ధామ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం పాస్ అయ్యే విధంగా సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులు పాఠాలు చెప్పాలని లేనియెడల నోటీసులు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి పాస్ శాతంపై ఆయన ఆరా తీశారు. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలు సందర్శించాలని ఆయన అన్నారు.గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పేజ్ వన్,పేజ్ టూ లో ఎన్ని పనులు మంజూరైనవి ఎన్ని పనులు పూర్తి చేసినది ఇంకా ఎన్ని పనులు పెండింగ్లో ఉన్నవి ఆయన తీశారు. ఏజెన్సీలో మారుమూల గ్రామాలకు 108 అంబులెన్సులు, ఐటీడీఏ అంబులెన్సులు, లీడర్ అంబులెన్సులు ఏ విధంగా పనిచేయుచున్నది అదేవిధంగా ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏ రిక్వైర్మెంట్ కావాల్సి ఉన్నది ఆయన ఆరా తీశారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఎప్పటికప్పుడు వివిధ రకాలైన మందులు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. ప్రతినెల ప్రభుత్వ ఆసుపత్రులలో ఎన్ని డెలివరీలు అవుతున్నది అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు రక్తహీనత లేకుండా ఏ చర్యలు చేపట్టిచున్నది ఆయన ఆరా ఎంఎంఆర్, ఐ ఆర్ ఎం ఎంత శాతం ఉన్నది ఆయన ఆరా తీశారు. జీడి మామిడి పిక్కల ప్రాసెసింగ్ గురించి ఏమేమి చేయుచున్నది అదేవిధంగా ఏ పరికరాలు అవసరమగుచున్నది ప్రతిపాదన సమర్పించాలని ఆయన అన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా ఎన్ని పనులు మంజూరైనవి ఎన్ని పనులు పూర్తి చేసింది అదేవిధంగా ఎన్ని పనులు చేయవలసి ఉన్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో నూతన అంగన్వాడి కేంద్రాల భవనాలు అదేవిధంగా మల్టీ పర్పస్ భవనాలకు నంబంధించిన వివరాలు సమర్పించాలని ఆయన తెలిపారు.ఏజెన్సీలో జన్మ పథకం ద్వారా ఎన్ని గృహాలు మంజూరైనవి అదేవిధంగా ఎన్ని గృహాలు పూర్తి చేసింది ఇంకా ఎన్ని గృహాలు పెండింగ్లో ఉన్నవి ఆయన ఆరా తీశారు అదేవిధంగా పివి టీజీ లకు సంబంధించిన గృహాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో గిరిజన రైతులు ఏ మండలంలో ఏ ఏ గ్రామాలలో ఏ ఏ వ్యవసాయం చేయుచున్నది నివేదిక సమర్పించాలని ఆయన అన్నారు. సెరికల్చర్ ద్వారా 200 ఎకరాలకు పైబడి సెరికల్చర్ పంట వేయుటకు ఏమేమి కావాలో ఆయన ఆరా తీశారు. అటవి హక్కులు చట్టం ద్వారా ఎంతమంది గిరిజనులకు పట్టాలు మంజూరు చేసింది అదేవిధంగా ఇంకా ఎంతమందికి పట్టాలు మంజూరు చేయవలసి ఉన్నది ఆయన ఆరా తీశారు.ఏజెన్సీ లోను పక్కాగా 1/70 చట్టం పక్కగా అమలు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని గిరిజన భూములు గిరిజనులకు మాత్రమే పూర్తి హక్కు ఉంటుందని అదేవిధంగా 1/70 చట్టం అమలు చేసే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలోని ప్రాజెక్ట్ అధికారుల ఆదేశాలు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పక్కాగా అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ ఐటీడీఏలో 1/70 చట్టంకు సంబంధించిన కేసులు ఎన్ని పెండింగ్లో ఉన్నవి అదేవిధంగా ఎన్ని పరిష్కరించినది ఆయన ఆరా తీశారు. పిసా చట్టం ఉపాధ్యక్షులు, కార్యదర్శులు గిరిజనులతోనే ఏర్పాటు చేయాలని అదేవిధంగా 1/70 చట్టం పక్కాగా అమలు చేయాలని అందుకు అందరు సహకరించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఏపీవో జనరల్ డిఎన్వి రమణ, పశు సంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏడియం & హెచ్ ఓ జి.శిరీష, ఈఈ లు ఐ. శ్రీనివాసరావు, రవికుమార్, పి హెచ్ ఓ చిట్టిబాబు, జిసిసి. డిఎం జి.పార్వతీశ్వరరావు, వెలుగు ఏపిడి దేగలయ్య, సిడిపిఓ సంధ్యారాణి

మన్యం బంద్ ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రంపచోడవరం: గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఆదివాసీ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో స్పష్టమైన హామీ ఇవ్వక పోవడంతో ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ పోరాటకమిటి ఆదివాసీ సంఘాలు మే 2 న రాష్ట్ర మన్యం బంద్ పిలుపిచ్చారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్డినెన్స్ విడుదల చెయ్యాలని, మెగా డీఎస్సీ నుండి ఆదివాసీ ప్రాంత పోస్టులు మినహాయించాలనీ డిమాండ్ చేస్తు ఈ బంద్ కు పిలుపు ఇచ్చినట్లు వారు తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ కి వినతిపత్రం : ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ కోసం ప్రభుత్వం ఆర్డినేన్స్ తీసురావాలని కోరుతూ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర , గిరిజన సంఘం జాతీయ నాయకులు పీ.అప్పల నర్సయ్య , దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్ర కమిటి సభ్యులు ఎస్, మాణిక్యం గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. సత్యనారాయ,విశాఖ జిల్లా కార్యదర్శి శోభన్ ,గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు కె.కాంతారావు, ఆదివాసి చైతన్య సంఘం జిల్లా అధ్యక్షులు వెదుర్ల లచ్చిరెడ్డి, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా. రామారావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల.బాబురావు, ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కంగాల. శ్రీనివాసరావు, సమర్థ కృష్ణ, గొర్ల. నారాయణ, ఫకీర్ దొర, సూరిబాబు, బోండ్ల వరప్రసాద్, కలిసి వినతి పత్రం అందజేశారు.

ప్రధానమంత్రి కార్యక్రమానికి తరలివెళ్లిన మండల కూటమినేతలు

విశాలాంధ్ర-పార్వతీపురం: భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి పునః ప్రారంభోత్సవ సమావేశానికి పార్వతీపురం నియోజకవర్గశాననసభ్యులు విజయచంద్ర సమక్షంలో సమావేశానికి పార్వతీపురం మండలం నుండి పెద్దఎత్తున కూటమి నాయకులు గురువారం బయలుదేరివెళ్లారు. నియోజక వర్గంలోని పురపాలక సంఘంతోపాటు పార్వతీపురం సీతానగరం బలిజిపేట మండలాల నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లినట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు.